APTEL/2009/29308

# స్నేహిత ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

22-02-2026
ఆదివారం
హైదరాబాద్
సంపుటి: 17 | సంచిక: 122
పేజీలు: 04 | వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్
FOLLOW:
https://epaper.expresstelugudaily.com



బాన్సువాడలో పోలీసుల తీరు అప్రజాస్వామికం 2



## నేను రాజకీయాల్లోనే ఉన్నాను

మావోయిస్ట్ పార్టీది ఇప్పుడు నిస్సహాయ స్థితి

వాళ్ల త్యాగల ఫలితంతోనే నేను బయటకు వచ్చా

రాజిరెడ్డి,దామోదర్, దేవ్ జీలు కూడా జనజీవన ప్రవంతిలోకి వస్తారు

మాజీ మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** మావోయిస్టు పార్టీ హెల్ప్ లెస్ కండిషన్ లో ఉంది. నేడు సీనియర్లను కాపాడుకునే పరిస్థితిలో మావోయిస్టు పార్టీ లేదు. అందుకే నేను పార్టీలో నుంచి బయటకు వచ్చాను. సీనియర్లను సీక్రెట్ ప్లేస్ లోకి తలదాచుకోవాలని 2025 ఆగస్టు తీసుకున్న నిర్ణయం పెద్ద తప్పు. 2025 ఆగస్టులో నన్ను వ్యతిరేఖించే వారు ఒక్క తీర్మానం చేసుకున్నారు. ఆ నిర్ణయం తప్పు.. అది ఆత్మహత్యాసదృశ్యం అని నాడే వ్యతిరేఖించాను. ఎందుకంటే అడుగుబయటపెట్టాలంటే ఐడెంటిటీ లేదు.తలదాచుకోవడం, పొరుగు ప్రాంతాలకు వెల్లాలనే నిర్ణయాలు ఆచరణ సాధ్యం కానివే, దేవ్ జీ, హిడ్మ నిర్ణయాన్ని నేను అప్పడే వ్యతిరేఖించాను. ఆధార్ కార్డు లేకుండా ఎక్కడికి పోగల్గుతాం. ఎక్కడి కి వెల్లలేరని ఆరోజే చెప్పాను.

మిగతా2లో...

## కష్టపడే వారికే కాంగ్రెస్‌లో గుర్తింపు

### వారసత్వంగా ఎవరికీ అవకాశాలు రావు



- మనం పడే కష్టం, శ్రమ ఎప్పటికీ వృథా పోవు
- పనితీరుపై నిరంతరం నిఘా.. మెరిట్ ఉంటేనే న్యాయం
- డీసీసీ పదవి అధికారం కాదు.. అది ఒక బాధ్యత
- ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయవద్దు
- విభేదాలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్వీకరించాలి
- సమిష్టి కృషితోనే పార్టీ ఓటింగ్ శాతం 40కి చేరిక
- గతంలో డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చాం
- అక్కడ అవకాశం రాని వారికి ఎమ్మెల్సీ పదవులు కల్పించాం
- పార్టీ కోసం కష్టపడిన మరో 60 మందికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చాం
- డీసీసీ శిక్షణా కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

2

## రైతులకు ఆధునిక సాంకేతికత చేరువ కావాలి

- రాష్ట్రంలో యూరియా కొరతను వెంటనే నివారించాలి
- రైతుల పక్షాన అసెంబ్లీలో గళం విప్పుతా
- సాగు పరికరాలపై రాయితీకి హరీష్ రావు డిమాండ్
- ఎన్టీఆర్ మైదానంలో అగ్రిషో సందర్శించిన హరీష్ రావు
- 500కు పైగా కంపెనీలతో అలరిస్తున్న ప్రదర్శన
- ఏఐ, డ్రోన్ టెక్నాలజీతో నూతన వ్యవసాయ విప్లవం దిశగా అడుగులు

2



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలి



**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని, రాష్ట్రానికి రావాల్సిన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మిగతా2లో...

- పేదల సొంతింటి కలపై కేంద్రానికి విన్నపం
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కేంద్ర నిధుల రాకలో జాప్యం
- రెండు ఏళ్లలో 5 లక్షల ఇళ్లు కావాలని ప్రతిపాదన
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి పొంగులేటి వినతి
- 11.57 లక్షల మంది అర్హుల గుర్తింపు.. డేటాబేస్ సిద్ధం
- పీఎంఏవై-జి పథకంలో చేరిన ప్రజా ప్రభుత్వం



## ఉత్పత్తికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కొనుగోళ్లు పెంచాలి

రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం దిగుబడులకు అనుగుణంగా కొనుగోలు, విక్రయాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

2

## మార్చి 31 నాటికి నక్సలిజం అంతం



**నేషనల్ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** ఈ ఏడాది మార్చి 31 గడువు నాటికి దేశం నుండి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులోని కర్రిగుట్ట కొండల్లో గతేడాది వేసవిలో నిర్వహించిన ఆపరేషన్ గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. 45 డిగ్రీల ఎండలో, అత్యంత కఠినమైన భౌగోళిక పరిస్థితుల మధ్య 21 రోజుల పాటు దళాలు వెనకడుగు వేయకుండా పోరాడాయని కొనియాడారు. ఈ క్రమంలో 31 మంది మావోయిస్టులను హతమార్చిన భద్రతా దళాల

మిగతా2లో...

- నిర్ణీత గడువులోగా దేశవ్యాప్తంగా మావోయిస్టుల నిర్మూలన
- కర్రిగుట్ట ఆపరేషన్‌లో భద్రతా దళాల అసాధారణ సాహసం
- ఈశాన్య ప్రాంతంలో తొలిసారిగా సీఆర్పీఎఫ్ దినోత్సవ పరేడ్
- జమ్మూకశ్మీర్‌లో ఆగిపోయిన రాళ్లదాడులు.. మణిపూర్‌లో అదుపులో హింస
- కేవలం మూడేళ్లలోనే క్లిష్టమైన లక్ష్య సాధన దిశగా అడుగులు
- 'రెడ్ టెర్రర్' నుంచి దేశానికి విముక్తి కల్పించడంలో కోబ్రా దళాల కృషి
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



2

## సర్పంచ్‌ల చేతికి అంగన్‌వాడీలు

- అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణకు 11 మందితో కమిటీ
- కమిటీ చైర్మన్‌గా సర్పంచ్, కన్వీనర్‌గా అంగన్ వాడీ టీచర్
- కమిటీలో పాఠశాల ఉపాధ్యాయుడు, రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లిదండ్రులకు చోటు
- చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా చర్యలు
- సెంటర్లలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు సర్కార్ నిర్ణయం



## ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2

## దూసుకుపోతున్న మేక్ ఇన్ ఇండియా

- హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రంగాలపై భారత్ సమాన దృష్టి
- 'మేడ్ ఇన్ ఇండియా' సెమీకండక్టర్ చిప్ ఎంతో కీలకం
- సెమీకండక్టర్ల తయారీలో అరుదైన ఖనిజాల ఆవశ్యం
- ఆ దిశగా భారత్ ఇప్పటికే బలమైన చర్యలు తీసుకుంటోంది
- దేశంలో 'రేర్ ఎర్త్ కారిడార్ల'ను నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నాం
- ఫాక్స్‌కాన్-హెచ్‌సీఎల్.. చిప్‌ల తయారీ పరిశ్రమకు ప్రధాని మోడీ శంకుస్థాపన

2

# కష్టపడే వారికే కాంగ్రెస్‌లో గుర్తింపు



**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** వికారాబాద్‌లో జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణా తరగతుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, మెరిట్ ఉన్న వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని, వచ్చిన అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం చేయవద్దని సూచించారు. వారసత్వంగా ఎవరికీ అవకాశాలు రావని, మనం పడే కష్టం, శ్రమ ఎప్పటికీ వృథా పోవని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణను శిక్షగా భావించవద్దని కోరారు. డీసీసీలుగా ఎన్నికైనంత మాత్రాన ఆ జిల్లాలపై తమదే ఆధిపత్యమని, తామే అధిపతులమని భావిస్తే అది పెద్ద తప్పిదమని రేవంత్ హెచ్చరించారు. డీసీసీ పోస్టు అనేది కేవలం అధికారం మాత్రమే కాదని, అది ఒక కుటుంబ పెద్దలాంటి బాధ్యత అని గుర్తు చేశారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే వారు ఉంటారని, ఇది మహాత్మా గాంధీ కాలం నుండి కొనసాగుతున్న సంప్రదాయమని పేర్కొన్నారు. భిన్న స్వరాలను ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్వీకరించాలే తప్ప, వ్యతిరేకించే వారిని పార్టీ నుంచి బయటకు పంపాలని చూస్తే అది పార్టీకి కీడు చేసినట్లవుతుందని హితవు పలికారు.
తాను పీసీసీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన సమయంలో పార్టీ పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉందని, సొంత పార్టీలోనే కొందరి నుంచి వ్యతిరేకత ఎదురైందని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ నేతలందరి ఇళ్లకు వెళ్లి వారిని కలిసినట్లు వివరించారు. వయసులో, అనుభవంలో చిన్నవాడినైనా పార్టీ తనకు అవకాశం ఇచ్చిందని, సహకరించాలని కోరి అందరినీ ఒప్పించినట్లు చెప్పారు. అందరం సమిష్టిగా కృషి చేయడం వల్లే పార్టీ ఓటింగ్ శాతం 2.5 నుండి 40 శాతానికి చేరిందని విశ్లేషించారు. గతంలో డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చామని, అక్కడ అవకాశం రాని వారికి ఎమ్మెల్సీ పదవులు కల్పించామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన మరో 60 మందికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామని, కష్టపడే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు.

# మార్చి 31 నాటికి నక్సలిజం అంతం

(మొదటి పేజీ తరువాయి)



సాహసాన్ని అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు.

**సీఆర్పీఎఫ్ దినోత్సవంలో కీలక వ్యాఖ్యలు**

ఈశాన్య ప్రాంతంలో తొలిసారిగా నిర్వహించిన 87వ సీఆర్‌పీఎఫ్ దినోత్సవ పరేడ్‌లో అమిత్ షా పాల్గొన్నారు. ప్రస్తుతం దేశంలో అంతర్గత భద్రత మెరుగుపడిందని, జమ్మూకశ్మీర్‌లో రాళ్లదాడుల ఘటనలు పూర్తిగా మృగ్యమయ్యాయని పేర్కొన్నారు. మణిపూర్‌లోనూ జాతి హింస ప్రస్తుతం నియంత్రణలో ఉందని వివరించారు. దేశ సరిహద్దులతో పాటు అంతర్గత శాంతిభద్రతల పరిరక్షణలో సీఆర్‌పీఎఫ్ పోషిస్తున్న పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. నక్సలిజం ఒకప్పుడు 12 రాష్ట్రాల్లోని అనేక జిల్లాల్లో విస్తరించి ఉండేదని, దానిని తుదముట్టించాలన్న కేంద్ర సంకల్పాన్ని భద్రతా దళాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నాయని చెప్పారు.

**రెడ్ టెర్రర్ నుంచి విముక్తి దిశగా**

మావోయిస్టులను గట్టి దెబ్బ తీయడంలో సీఆర్‌పీఎఫ్, కోబ్రా దళాలు అత్యంత కీలక పాత్ర పోషించాయని అమిత్ షా వివరించారు. కేవలం మూడు సంవత్సరాల స్వల్ప వ్యవధిలోనే ఈ క్లిష్టమైన లక్ష్యాన్ని సాధించే దిశగా చేరువయ్యామని పేర్కొన్నారు. దేశాన్ని 'రెడ్ టెర్రర్' నుంచి విముక్తి చేయడంలో ప్రాణాలకు తెగించి పోరాడుతున్న జవాన్ల సేవలను స్మరించుకున్నారు. నక్సలిజం ప్రభావం ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతున్నాయని, త్వరలోనే దేశం ఈ సమస్య నుంచి పూర్తిగా బయటపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సహాయ

# సహకారాలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్‌లో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. పేదల సంక్షేమాన్ని విస్మరించిన గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో కేంద్రం నుండి ఒక్క ఇల్లు కూడా సాధించలేకపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాలకు ఇళ్లు కేటాయించాలని గత రెండు సంవత్సరాలుగా కేంద్రాన్ని పదేపదే కోరుతున్నట్లు వివరించారు.

**5 లక్షల ఇళ్లపై దృష్టి..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే రాష్ట్రం అధికారికంగా పీఎం ఏవైజి పథకంలో చేరిందని పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత 12 ఏళ్లలో పెరిగిన డిమాండ్ దృష్ట్యా ఈ ఏడాది 3 లక్షల ఇళ్లు, వచ్చే ఏడాది మరో 2 లక్షల ఇళ్లను ప్రత్యేకంగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఇప్పటికే ఇంటింటికీ విస్తృత సర్వే నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. పేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, దీనికి కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**అర్హుల గుర్తింపు పూర్తి..**

కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ఆవాస్+2024 మొబైల్ యాప్ ద్వారా మరోసారి సర్వే నిర్వహించి మొత్తం 11.57 లక్షల అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించినట్లు పొంగులేటి కేంద్ర మంత్రికి వివరించారు. డేటాబేస్ పక్కాగా ఉందని, ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు కేంద్రం తోడ్పాటు అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ గృహ నిర్మాణ రంగాల్లో ఎదురవుతున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం.

# సర్పంచ్‌ల చేతికి అంగన్‌వాడీలు

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** గ్రామాలలో నిరుపేదల పిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించే దిశగా పథకంలో పలు మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ నేపథ్యంలో అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను సర్పంచ్ లకు అప్పగిస్తూ ప్రస్తుత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఆయా కేంద్రాల్లోని చిన్నారులు గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ చేయనున్నారు. అలాగే సిబ్బంది సమయపాలన మెరుగు పడడంతో పాటు అక్రమాలకు చెక్ పడనుందనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం.

**సర్పంచ్ చైర్మన్ గా..**

అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణకు సంబంధించి 11 మందితో కమిటీని ఏర్పాటు చేయనున్నారు ఈ కమిటీకి సర్పంచ్ చైర్మన్ గా, అంగన్వాడీ టీచర్ కన్వీనర్ గా వ్యవహరిస్తారు. పాఠశాల ఉపాధ్యాయుడు, రిటైర్డ్ ఉద్యోగి చిన్నారుల తల్లిదండ్రులు సభ్యులుగా ఉంటారు.

**అక్రమాలకు చెక్..**

అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులతో పాటు గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. అయితే కొన్ని కేంద్రాలలో టీచర్లు,ఆయాలు పక్కదారి పట్టిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అలాగే సమయపాలన పండించకపోవడం కొంతమంది కేంద్రానికి రాకపోవడం, హాజరు వేసుకొని ఇంటి బాట పట్టడం సొంత పనుల్లో బిజీగా ఉండడంతో కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది చిన్నారులకు ఆటపాటలతో విద్యా అందించాల్సి ఉండగా వారిని కూర్చోబెట్టి వెళ్ళిపోతున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆయా కేంద్రాలకు చిన్నారులను తీసుకువచ్చే బాధ్యత ఉన్నప్పటికీ విస్మరిస్తున్నారనే చర్చ నడుస్తోంది. అలాగే చిన్నారులకు ఇచ్చే మురుకులు, కోడిగుడ్లు సక్రమంగా అందించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆరోగ్య లక్ష్మీ పథకం కింద గర్భిణీలు బాలింతలతో పాటు మూడు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు భోజనం పెట్టాలి. ఉడికించిన గుడ్డు ఇవ్వాలి.అయితే కొంతమంది టీచర్లు లబ్ధిదారుల ఇంటికి ఇవ్వడంతో వాటిని ఇంటిల్లిపాది వినియోగిస్తున్నారు. దీంతో గర్భిణీలు బాలింతలకు పౌష్టి కాహారం అందడం లేదు. అయితే ఈ కమిటీతో ఇలాంటి వాటికి చెక్ పడనుందనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం .

**పర్యవేక్షణతో గాడిన పడేనా..**

సర్పంచ్ కు అంగన్వాడి కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడంతో కేంద్రాలు గాడిన పడుతాయని పలువురు లబ్ధిదారులు చర్చించుకుంటున్నారు. ఆయా కేంద్రాలను ఐసిడిఎస్ పీడీతో పాటు సిడిపిఓలు, సూపర్వైజర్లు పర్యవేక్షించాల్సి ఉంటుంది వీరిలో చాలామంది కార్యాలయానికి పరిమితం కావడం చుట్టపుగా వచ్చి వెళ్లడమే తప్ప ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని లబ్ధిదారుల తల్లిదండ్రులు వాపోతున్నారు ఆయా కేంద్రాల్లో చిన్నారులు ఉండకపోయినా సరుకులను లబ్ధిదారులకు ఇచ్చినట్లుగా కొంతమంది నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సర్పంచ్ తో పాటు కమిటీ సభ్యులు పర్యవేక్షించడంతో పూర్వ రాధ ఇక విద్య బలోపితం కానుంది. ఇక్కడ చదివిన పిల్లలను సర్కార్ బడిలో చేర్పించడంతో అందులోనూ విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

# ఉత్పత్తికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కొనుగోళ్లు పెంచాలి

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం దిగుబడులకు అనుగుణంగా కొనుగోలు, విక్రయాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను బట్టి ఆయా రకాల వరి పంటలను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో తెలంగాణ బియ్యానికి ఉన్న గుర్తింపును మరింత బలోపేతం చేసి ఎగుమతులు పెంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర బియ్యం దిగుమతి చేసుకుంటున్న దేశాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలను ఆహ్వానించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఉత్పత్తికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కొనుగోళ్లు పెంచాలని మంత్రి డిమాండ్ చేశారు. కేంద్రం నిర్దేశించిన 50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని రాష్ట్రం ఇప్పటికే అధిగమించిందని, తాజా ఖరీఫ్ సీజన్‌లోనే 72 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

**ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే..**

ధాన్యం కొనుగోళ్లు, సన్నాలకు బోనస్, నిల్వపై వడ్డీ చెల్లింపులు కలిపి రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.25,000 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా 202526 నాటికి 160 మిలియన్ మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని, అందులో తెలంగాణ వాటా సుమారు 10-11 శాతం ఉంటుందని తెలిపారు. బియ్యం ఎగుమతులపై కేంద్రం విధించిన నిషేధం ఎత్తివేత తర్వాత అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు గణనీయంగా పడిపోయినట్లు మంత్రి పేర్కొన్నారు. బ్రోకెన్ రైస్ టన్ను ధర 650 డాలర్ల నుంచి 350 డాలర్లకు తగ్గిందన్నారు. ఇప్పటివరకు ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, ప్రస్తుతం వియత్నాం మీద ఆధారపడి బియ్యం దిగుమతి చేసుకుంటున్న ఫిలిప్పీన్స్ తెలంగాణ బియ్యం కొనుగోలుపై ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ టన్నుల బియ్యం దిగుమతి చేసుకునే నైజీరియా వంటి దేశాలు కూడా ఆశాజనక మార్కెట్లుగా కనిపిస్తున్నాయని చెప్పారు. సంబంధిత దేశాల్లో వినియోగించే బియ్యం రకాలపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేసి, ఆయా రకాల పంటలను రాష్ట్రంలో ప్రోత్సహించేలా రైతాంగానికి మార్గదర్శకాలు ఇవ్వాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రతో పాటు ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు

- పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకోవాలి
- పత్తి రైతు పంటను పూర్తిగా విక్రయించే వరకు కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంచాలి
- కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడకుండా, సమయ ఆదా జరిగింది
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్రంలో ఈనెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు జరిపేందుకు సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి పత్తి రైతు తన పంటను పూర్తిగా విక్రయించే వరకు కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంచాలని కోరారు. శనివారం ఒక ప్రకటనలో పేర్కొంటూ నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉండటంతో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని సీసీఐను ప్రత్యేకంగా కోరినట్లు చెప్పారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కొనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు.

**పారదర్శకంగా కొనుగోళ్లు..**

కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు, జిన్నింగ్ మిల్లులు నుండి వ్యతిరేకత వచ్చిన, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు పోయింది. ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడకుండా, సమయ ఆదా జరిగిందని, దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్ల గడువు పొడిగించడంతో రైతులకు ఉపశమనం లభించిందని తెలిపారు. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని రైతులు సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

# నేను రాజకీయాల్లోనే ఉన్నాను..

(మొదటి పేజీ తరువాయి)

ఒడిశా నుంచి వచ్చే వరకు బస్వరాజ్ ,సతీష్‌లు సాయుధ పోరాట విరమణ కోసం తీసుకున్న నిర్ణయంను కొనసాగించాను. అందరిని కలిసి చర్చించి, లొంగుబాటు నిర్ణయం తీసుకున్నాం. ఆయుధాలు వదలాలని చెప్పిన తర్వాత ఆయుధాలు అప్పగిస్తే తప్పేంటీ. నాకు ఇప్పటికీ ఆధార్ కార్డు లేదు. అప్లై చేస్తే రిజక్ట్ అయింది. అలాగే నాకు ఫోన్ కూడా లేదు, సిమ్ కార్డు లేదు అని జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావ్ అలియాస్ సోను దాదా అన్నారు. తెలుగు న్యూస్ ఛానల్స్ ఇచ్చిన ఇంటర్వ్యూలో మల్లోజుల పలు సంచలన విషయాలను వెల్లడించారు.

**వారందరి కోసమే నేనే బయటకు వచ్చాను..**

సీనియర్లను కాపాడుకోవడం కోసం అనేక మందిని బయటకు పంపించాను. కొద్ది మంది కావాలని ఆరోపణలు చేశారు. ప్రాణత్యాగం చేసిన వారి ఆశయాలను ముందుకు తీసుకపోవడం కోసమే నేను లొంగిపోయాను. ప్రాణ త్యాగం చేసిన వారిలో మా అన్న కిషన్ జీ సైతం ఉన్నారు. త్యాగం నుంచి గుణపాఠంగా నేర్వాలి. వారందరి త్యాగఫలమే నేను బయటకు రావడం జరిగింది. మావోయిస్టు పార్టీలో కులతత్వం లేదు, వివక్ష అంతకంటే లేదు. ఎంఎల్ అంటే మాదిగోళ్లు, ఎల్ అంటే లేనోళ్ల వద్ద ఉండేదే సీపీఐ ఎంఎల్ అని నాడు కొండపల్లి సీతారామయ్య చెప్పారు. నేను బయటకు వచ్చాక చాలా ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ప్రజల మైండ్‌ను డైవర్ట్ చేయడం కోసం ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు.

**నేను రాజకీయాల్లోనే ఉన్నాను..**

విప్లవ పార్టీ కులం అనేది లేదు. నేను బ్రాహ్మణ్ , మహరాష్ట్ర సీఎం ఫడ్నవీస్ బ్రాహ్మణ్ అని, గడ్చిరొలి ఎస్పీ బ్రాహ్మణ్ అని మాట్లాడి కులతత్వం అంటగడుతన్నారు. నేను చెప్పిన మాట వినలేదు, బయటకు రాలేదు దాంతో కొద్ది మంది అమరులయ్యారు. రాజిరెడ్డి,దామోదర్ ,దేవ్ జీ లు జనజీవన స్రవంతిలోకి వస్తారు. మార్పుకు అతీతం ఏది కాదు, నిన్నటి రాజ్యం , ఈరోజు రాజ్యం కు తేడాలున్నాయి. ప్రజాస్వామ్యం కోసం పనిచేద్దామని ఆశిస్తున్న. 40 ఏళ్ల కింద తెలంగాణను వదిలిపెట్టాను. తెలంగాణ పరిస్థితి నాకు తెల్వదు. దండకారణ్యంలో పనిచేశాను, ఆదివాసీల్లో మార్పు వచ్చింది, ఇంకా రావాల్సి ఉంది. నేను రాజకీయాల్లోనే ఉన్నాను, ఇప్పుడు ఉన్నా, రేపు కూడా ఉంటా.

# దూసుకుపోతున్న 'మేక్ ఇన్ ఇండియా'

**నేషనల్ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** భారత్‌కు 'మేడ్ ఇన్ ఇండియా' సెమీకండక్టర్ చిప్ ఎంతో కీలకమని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని జేవార్‌లో ఫాక్స్‌కాన్, హెచ్‌సీఎల్ సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటు కానున్న సెమీకండక్టర్ చిప్ తయారీ ప్లాంట్‌కు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, సాంకేతిక రంగంలో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రంగాలపై భారత్ సమాన దృష్టి పెడుతోందని స్పష్టం చేశారు. సెమీకండక్టర్ల తయారీలో అరుదైన ఖనిజాల ఆవశ్యకతను ప్రధాని నొక్కిచెప్పారు. ఆ దిశగా భారత్ ఇప్పటికే బలమైన చర్యలు తీసుకుంటోందని, సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతమిచ్చేలా దేశంలో 'రేర్ ఎర్త్ కారిడార్ల'ను నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

**దూసుకుపోతున్న 'మేక్ ఇన్ ఇండియా'**

గత 11 ఏళ్లలో 'మేక్ ఇన్ ఇండియా' ఒక బలమైన బ్రాండ్‌గా దూసుకుపోతున్నదని మోడీ అన్నారు. దేశంలో ప్రస్తుతం ఎలక్ట్రానిక్స్ తయారీ 6 రెట్లు, వాటి ఎగుమతులు 8 రెట్లు, మొబైల్ తయారీ ఏకంగా 28 రెట్లు పెరిగిందని గణాంకాలతో సహా వివరించారు. సాంకేతిక ప్రపంచంలో భారత్ కేవలం సాఫ్ట్‌వేర్‌కే పరిమితం కాకుండా, హార్డ్‌వేర్ అభివృద్ధిపైనా సమాంతరంగా దృష్టి సారిస్తోందని ప్రధాని అన్నారు. సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కూడా భాగస్వామ్యం కావడం గర్వకారణమన్నారు. భారత్ అభివృద్ధి పథంలో అత్యంత వేగంగా దూసుకుపోతోందని ఎర్రకోట సాక్షిగా చెప్పినట్లు గుర్తుకు చేశారు. 2026 ప్రారంభం నుంచే మన ప్రగతి మరింత వేగవంతమైందని, ఈ వారం భారత్‌కు ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 'ను ప్రధాని ప్రస్తావించారు. ప్రపంచ దేశాల అధినేతలు, టెక్ దిగ్గజాలు ఈ సదస్సులో పాల్గొని భారత్ ఏఐ సామర్థ్యాన్ని, మన విజన్‌ను అర్థం చేసుకుని ప్రశంసించారని గుర్తుచేశారు.

# బాన్సువాడలో పోలీసుల తీరు అప్రజాస్వామికం

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో శుక్రవారం రాత్రి బీజేపీ నేతలు చేపట్టిన నిరసన ఉద్రిక్తంగా మారిన ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు స్పందించారు. పట్టణంలోని రిలయన్స్ మార్ట్ షోరూమ్‌లో పనిచేస్తున్న ఓ మహిళ పట్ల ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడనే ఫిర్యాదుతో హిందూ సంఘాలు ధర్నాకు దిగాయి. ఈ క్రమంలో మరో వర్గం రాళ్లతో దాడి చేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేయడంతో పరిస్థితి మరింత చేయిదాటింది. బీజేపీ శ్రేణులు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీఛార్జీ చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

**పోలీసుల తీరుపై మండిపాటు..**

ఈ పరిణామాలపై రాంచందర్ రావు సోషల్ మీడియా వేదికగా ఒక వీడియోను విడుదల చేసి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బాన్సువాడలో చోటుచేసుకున్న పరిణామాలు అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ కార్యకర్తల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్ర అభ్యంతరకరమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలపడం పౌరుల ప్రాథమిక హక్కు అని, పోలీసుల బలప్రయోగంతో ఆ హక్కును కాలరాయాలని చూడటం అప్రజాస్వామికమని విమర్శించారు. పోలీసుల నిరంకుశ చర్యలు తగవని హితవు పలికారు.

**బేషరతు విడుదల చేయాలి..**

బీజేపీ కార్యకర్తల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాంచందర్ రావు స్పష్టం చేశారు. అరెస్టయిన వారందరినీ తక్షణమే, ఎటువంటి షరతులు లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరితే నిరసనకారులపై లాఠీఛార్జీ చేయడం ఏంటని ప్రశ్నించారు. బాన్సువాడలో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు విఫలమయ్యారని, ఏకపక్షంగా వ్యవహరించడం మానుకోవాలని సూచించారు.

# రైతులకు ఆధునిక సాంకేతికత చేరువ కావాలి



**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మైదానంలో కొనసాగుతున్న రైతుబడి అగ్రి షోను బీఆర్ఎస్ నేత హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలోని స్టాళ్లను తిలకించి, రైతుల కోసం ఏర్పాటు చేసిన వినూత్న సాంకేతికతను పరిశీలించారు. అనంతరం హరీష్‌రావు మాట్లాడుతూ..రైతులకు అగ్రిషో ఎన్నో రకాలుగా దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రదర్శనలు ప్రభుత్వం స్వయంగా నిర్వహిస్తే సాగు రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని, రైతులకు మరింత మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న యూరియా కొరతను నివారించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

**అసెంబ్లీలో రైతుల పక్షాన పోరాటం**

రైతులకు అవసరమైన ఆధునిక వ్యవసాయ పరికరాలను భారీ సబ్సిడీపై అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సాగు పనిముట్లకు రాయితీలు కల్పించే అంశంపై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో రైతుల పక్షాన గట్టిగా చర్చిస్తానని భరోసా ఇచ్చారు. సాంకేతికతను సామాన్య రైతుకు అందుబాటులోకి తెచ్చినప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 20న ప్రారంభమైన ఈ ప్రతిష్టాత్మక వ్యవసాయ ప్రదర్శన 22వ తేదీ వరకు కొనసాగనుంది. దేశ, విదేశాలకు చెందిన సుమారు 500కు పైగా కంపెనీలు తమ స్టాళ్లను ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తున్నాయి.

**అత్యాధునిక సాంకేతికతకు వేదిక..**

ఈ ప్రదర్శనలో ముఖ్యంగా నూతన యంత్రాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి అత్యాధునిక అంశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటితో పాటు విత్తనాలు, మొక్కలు, ఎరువులు, డ్రిప్ పరికరాల వంటివి రైతులకు ప్రదర్శనకు ఉంచారు. మూడు రోజుల పాటు సాగే ఈ వేడుకలో వ్యవసాయ రంగ నిపుణులతో ప్రత్యేక సదస్సులు కూడా నిర్వహిస్తున్నారు. సందర్శకులు www.rbagrishow.com వెబ్ సైట్ ద్వారా ముందస్తుగా టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చని, నేరుగా వచ్చే వారికి కూడా ప్రవేశం ఉంటుందని నిర్వాహకులు వెల్లడించారు.

# పోతంగల్ మండల సర్పంచ్ ఫోరం కన్వీనర్గా సింధే షాజీ పాటిల్

- మండల సర్పంచ్ ఫోరం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక
- పోచారం,కాసుల సహకారంతో సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మెన్ కాసుల బాలరాజుల సహాయ సహకారముతో పోతంగల్ మండల పరిధిలోని సర్పంచుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన పొతంగల్ మండల సర్పంచ్ ఫోరం కన్వీనర్ సింధె షాజీ పాటిల్ అన్నారు.శనివారం పోతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు హైకమాండ్ ఆదేశాల మేరకు పోతంగల్ మండల సర్పంచ్ ఫోరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.మండల సర్పంచ్ ఫోరం కన్వీనర్ గా సుంకిని గ్రామ సర్పంచ్ సిందే షాజి పాటిల్ ను 19 గ్రామాల సర్పంచ్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మండల సర్పంచ్ ఫోరం కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా జల్లాపల్లి ఆబాది గ్రామ సర్పంచ్ బర్మావత్ వివేక్,కార్యదర్శి గా హంగర్గ ఫారం గ్రామ సర్పంచ్ రజియా బేగం (ఫెరోజ్),క్యాషియర్ గా కారేగం గ్రామ సర్పంచ్ నరహరి సునీల్, సలహాదారులుగా బాకర్ ఫారం గ్రామ సర్పంచ్ కనకమెడల శ్రీనివాస రావు, కొల్లూర్ గ్రామ సర్పంచ్ లోని జగన్, జల్లాపల్లి తండా గ్రామ సర్పంచ్ ధారావత్ రాజు,కల్లూర్ గ్రామ సర్పంచ్ చెన్నూర్ రామ్ రెడ్డి,సోంపూర్ గ్రామ సర్పంచ్ పవార్ కోమల్ సంజీవ్ పాటిల్ లను ఎన్నుకొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఫోరం కన్వీనర్ సింధె షాజీ పాటిల్ మాట్లాడుతూ..పోచారం శ్రీనివాస్ రెడ్డి,కాసుల బాలరాజు సహాయ సహకారాలతో పోతంగల్ మండలం అభివృద్ధిలో ముందుండేలా తీర్చి దిద్దుతానని అన్నారు.మండల పరిధి లోని సర్పంచ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.మండల పరిధి లోని గ్రామాల అభివృద్ధి పనులకు చేదోడువాదోడుగా ఉంటానని అన్నారు. నా పై నమ్మకంతో నన్ను మండల సర్పంచ్ ఫోరం కన్వీనర్ గా నియమించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి,కాసుల బాలరాజు,పోచారం భాస్కర్ రెడ్డి,పోచారం సురేందర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మండల కార్యవర్గ ఏర్పాటుకు సహకరించిన మండల పరిధిలోని చేతన్ నగర్ గ్రామ సర్పంచ్ కృహడే కాంతా సునీల్, దోమలెడ్గి గ్రామ సర్పంచ్ కోడూరు దేవిక (శ్రీధర్),హంగర్గ గ్రామ సర్పంచ్ నీరడీ ఉదయ్ భాస్కర్,హెగ్డోలి గ్రామ సర్పంచ్ రామోచి నాగరాజు,జల్లాపల్లి విలేజ్ గ్రామ సర్పంచ్ సుంకు లతా రవి, జల్లాపల్లి ఫారం గ్రామ సర్పంచ్ షేక్ దస్తగిరి,కొడిచెర్ల గ్రామ సర్పంచ్ మొండె కవిత ఈర్వంత్,పోతంగల్ గ్రామ సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మం ఢ్లు,పీ.ఎస్.ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ గాండ్ల రాంబాయి (సాయినాథ్),టాక్లి గ్రామ సర్పంచ్ మగరే పద్మావతి సాయి కిరణ్,తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ బోయి సైదవ్వ (విజయ్ కుమార్) లకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు పేరు పేరునా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతన కార్య వర్గానికి ఉమ్మడి కోటగిరి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు,మాజీ ఎంపీపీ గంధపు పవన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నీరడి గంగాధర్,మాజీ మండల అధ్యక్షులు ,మాజీ సర్పంచ్ ఎజాజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అభినందనలు ,శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యార్థులు శ్వాసపై ధ్యాస ఉంచాలి

**పిరమిడ్ ఆధ్వర్యంలో శిక్షణ.. - మార్చి 1న శాకాహార ర్యాలీ**



**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** విద్యార్థుల్లో ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందించేందుకు శ్వాసపై ధ్యాస (బ్రీతింగ్ టెక్నిక్స్) ఉంచాలని పిరమిడ్ యోగ శిక్షకులు సతీష్, జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. శనివారం ఝురాసంగం, కుప్పా నగర్‌లోని జడ్పీ హైస్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,తెలంగాణ మోడల్ స్కూల్, జ్యోతిబా పూలే పాఠశాలల్లో "శ్వాసపై ధ్యాస" అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్వాసను సక్రమంగా నియంత్రించడం ద్వారా ఒత్తిడి తగ్గి, చదువులో ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం శ్వాసాభ్యాసం చేయడం వల్ల జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం మెరుగుపడతాయని సూచించారు. మార్చి 1న జహీరాబాద్ పట్టణంలో నిర్వహించనున్న శాకాహార ర్యాలీకి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మహేంద్రలో ఈనెల 25 న ఉద్యోగ మేళా

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా లోని నిరుద్యోగులకు ఇది గొప్ప అవకాశం జహీరాబాద్ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 25న ఉదయం 10 గంటలకు భారీ ఉద్యోగం మేళా నిర్వహించనున్నారు. జిల్లాలోని నారాయణఖేడ్ తో పాటు అన్ని ప్రాంతాల నిరుద్యోగులకు గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డిఆర్డిఓ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఐటిఐ, ఇంటర్ పూర్తి చేసిన 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల కలిగిన యువతి,యువకులు జహీరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్ కు నిరుద్యోగులు సంబంధిత విద్యార్థులు జిరాక్స్ కాపీలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు,జిరాక్స్ కాపీలు పాస్ ఫోటో సైజులో ఫోటోలతో హాజరు కాగలరని ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు హాజరుకావాలని కోరారు.జహీరాబాద్ మహేంద్ర అండ్ మహేంద్ర ఆటోమేటిక్ డివిజన్ అప్రెంటీషిప్,పదవ తరగతి 10500, ఐటిఐ అన్ని ట్రేస్ 11500 ఇంటర్ 11400 పూర్తిచేసి ఉండాలన్నారు.

## ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని మరికల్ రైతు వేదిక లో ఎంపీడీవో సోమలింగం,12 గ్రామ పంచాయతీల కార్యదర్శిలు చౌడపూర్ మండల స్థానిక ప్రజా జ్యోతి రిపోర్టర్ యోగ శ్రీనయ్య ఆధ్వర్యంలో జాతీయ తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతి 2026వ సంవత్సర క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ పత్రికా రంగంలో ప్రజా జ్యోతి ఒక ప్రముఖ పత్రికగా పాఠకులకు మనసులలో నిలబడి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అను బంధాలతో తన విజయ పరంపరను కొనసాగిస్తూ ప్రజలు మా మీద ఉంచిన నమ్మకాన్ని నిలుపుకుంటూ ప్రజల మధ్య ముందు వరుసలో నిలుస్తూ ప్రతి అక్షరం ప్రజల కోసం ముందుకు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమలింగం,12 గ్రామ పంచాయతీల కార్యదర్శిలు చౌడాపూర్ మండల ప్రజా జ్యోతి రిపోర్టర్ జోగు శ్రీనయ్య,వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు ఉప సర్పంచులు మరియు వార్డ్ మెంబర్లు పాల్గొనడం జరిగింది.

## కోటగిరిలో ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గు

**పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్,ఎంపీడీవో**




**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** కోటగిరి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ళ పనులను ఎంపీడీవో జీ.విష్ణు,స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్,మాజీ ఎంపిటిసి కొట్టం మనోహర్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.శుక్రవారం కోటగిరి గ్రామానికి చెందిన ఎస్.లావణ్య యొక్క ఇందిరమ్మ ఇళ్లుకు వారు ముగ్గు పోసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో విష్ణు,సర్పంచ్ బర్ల మధుకర్,మాజీ ఎంపిటిసి కొట్టం మనోహర్ మాట్లాడుతూ.. కూడు,గుడ్డ,నీడ అనే అంశాలతో ప్రతి ఒక్క పేదవారి అభ్యున్నతే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల మేరకు ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని.ఇంటి నిర్మాణంలో జరుగుతున్న పురోగతికి అనుగుణంగా లబ్ధిదారుల ఖాతా లో రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని అన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు మరిన్ని ఇండ్లను మంజూరు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటి వరకు కోటగిరిలో 70 శాతం వరకు ఇందిరమ్మ ఇండ్లు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని. మిగిలిన ఇండ్లకు కొన్ని సాంకేతిక సమస్యలను సరిచేసి ముగ్గులు వేసి ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండలంలో సుమారు 499 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో సుమారు 80 శాతం వరకు వివిధ నిర్మాణ దశలో ఇంటి పనులు జరుగుతున్నాయని.మిగత వాటికి వెంటనే టెక్నికల్ సమస్యలను అధిగమించి ముగ్గు వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ముజఫర్ బేగ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముప్పారంలో గ్రామసభ




**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలం ముప్పారంలో శనివారం గ్రామ సర్పంచ్ కవిత అధ్యక్షతన గ్రామసభ సమావేశాన్ని నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలపై ప్రస్తావించగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ కవిత అన్నారు. గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేశ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు



OFFICE OF MANDAL PRAJA PARISHAD ALLADURG, DISTRICT MEDAK
Batch Wise Ward Members Training Schedule


| Sl.No. | Batch No. | GP Name | Date of Training | No of Members |
|---|---|---|---|---|
| 1 | Batch-I | 1. Alladurg | 23/02/2026 to 27/02/2026 | 12 |
| | | 2. Appajipally | | 10 |
| | | 3. Gadipeddapur | | 12 |
| | | 4. Kaidampally | | 8 |
| | | 5. Rampur | | 8 |
| | | 6. Reddypally | | 8 |
| | | 7. Seethanagar | | 8 |
| | | 8. Venkatraopet | | 8 |
| | | Total | | 74 |
| 2 | Batch-II | 1. Bahirandibba | 02/03/2026 and 04.03.2026 to 07/03/2026 | 10 |
| | | 2. Chevella | | 10 |
| | | 3. Chilver | | 10 |
| | | 4. Gollakunta thanda | | 8 |
| | | 5. Mohmadapur | | 10 |
| | | 6. Mupparam | | 10 |
| | | 7. Muslapur | | 12 |
| | | 8. Nadimithanda | | 8 |
| | | Total | | 78 |

Mandal Parishad Development Officer
Mandal Praja Parishad Alladurg

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలం పరిధిలో గల 16 గ్రామ పంచాయతీల నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు సోమవారం నుండి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి, పత్రికా విలేకరులకు తెలిపారు. వారు మాట్లాడుతూ..మండలంలోని గ్రామపంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఫిబ్రవరి 23 నుండి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. మండలంలోని కస్తూరిబా జూనియర్ కళాశాలలో వార్డు సభ్యులకు రెండు బ్యాచ్లు చేసి మొదటి బ్యాచి ఫిబ్రవరి 23 నుండి అల్లాదుర్గం అప్పాజీపల్లి గడి పెద్దాపూర్ కాగితంపల్లి రాంపూర్ రెడ్డిపల్లి సీతానగర్ వెంకట్రావ్ పేట్ గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని రెండవ బ్యాచ్ మార్చి మూడు నుండి ఏడు వరకు బహిరన్ దిబ్బ, సిల్వర్,చేవెళ్ల,గొల్ల కుంట తండా, ముస్లాపూర్,ముప్పారం,మాందాపూర్,నడిమి తండా,గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని అందరూ వార్డు సభ్యులు విధిగా హాజరు కావాలని ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**కాలి బూడిదైనా సామాగ్రి**



**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** విద్యుత్ సమస్యల కారణంగా ఇల్లు కాలి బూడిద అయిన సంఘటన మోమిన్ పేట్ మండల పరిధిలోని ఇజ్రా చిట్టెంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జాపర్ల రెడ్డి ఇల్లు తీవ్రమైన (ఎక్కువ)విద్యుత్ సరఫరా వల్ల కాలి పోయి తీవ్ర నష్టం జరిగిందని సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెగావత్ మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు సమస్యల గురించి అధికారులకు, లైన్మెన్ లకు పలుమార్లు తెలిపిన పట్టించుకోలేదని తెలిపారు.సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు ఇలాంటి సంఘటనలు జరగకుండా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి విద్యుత్ లైన్ పరిశీలించి మరమ్మత్తులు చేయాలని తెలిపారు.కూలి నాలి చేసుకొని జీవనం చేసే పేద కుటుంబానికి తీవ్ర నష్టం జరిగింది వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అలాగే కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన నాయకులు

**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని భూపతీపూర్ గ్రామ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని వేములవాడ అర్చకులు వేముగంటి గిరిధరాచార్యులు, ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటకృష్ణ, వెంకటరమణ సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉప సర్పంచ్ సంజీవచారి నాయకులు మహేందర్ గౌడ్,చంద్రశేఖర్,శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ,ముత్యం రెడ్డి,హరీష్ వార్డ్ మెంబెర్స్ పృథ్వీ,రాము ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని జ్ఞాపిక సాలువాతో సన్మానించారు.




## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణా ఎంపిడిఓ సోమలింగం





**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండల కేంద్రంలో 12 గ్రామ పంచాయితిల వార్డు మెంబర్లు ఉపసర్పంచులకు మరికల్ రైతు వేదికలో గత ఐదు రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది.ఈ సందర్భంగా ఎంపిడిఓ సోమాలిన మాట్లాడుతూ..శిక్షణలో నేర్చుకున్న విషయాలను వార్డు సభ్యులు తమ పరిధిలోని గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు.గ్రామ పాలనలో వార్డు సభ్యులు అత్యంత కీలకమని,వారు తమ విధులు మరియు బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ నిధుల వినియోగం, గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ ) తయారీ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పథకాలు, వార్డు సభల నిర్వహణ మరియు పారిశుద్ధ్యం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మల్కాపూర్ ఉపసర్పంచ్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ..గ్రామ సమస్యల పైన మాకున్న అనుభవానికి ఈ శిక్షణ తోడు కావడం వలన మా వార్డు సమస్యల పరిష్కారం చేసుకోగలం అనే నమ్మకం కలిగింది.అధికారులతో ప్రజా ప్రతినిధులుతో సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్య చేసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పటు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు 12 గ్రామ పంచాయతీల కార్యదర్శులు అధికారులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వార్డ్ మెంబర్లకు శిక్షణ పూర్తి

**వార్డు సభ్యుల శిక్షణా ముగింపు**



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చౌడాపూర్ మండల కేంద్రంలో 12 గ్రామ పంచాయితిల వార్డు మెంబర్లు ఉపసర్పంచులకు చౌడాపూర్ రైతు వేదికలో గత ఐదు రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. శిక్షణలో నేర్చుకున్న విషయాలను వార్డు సభ్యులు తమ పరిధిలోని గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామ పాలనలో వార్డు సభ్యులు అత్యంత కీలకమని, వారు తమ విధులు మరియు బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ నిధుల వినియోగం, గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ ) తయారీ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పథకాలు, వార్డు సభల నిర్వహణ మరియు పారిశుద్ధ్యం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఉప సర్పంచ్ బ్యాగరి రాజు మాట్లాడుతూ..గ్రామ సమస్యల పైన మాకున్న అనుభవానికి ఈ శిక్షణ తోడు కావడం వలన మా వార్డు సమస్యల పరిష్కారం చేసుకోగలం అనే నమ్మకం కలిగింది. అధికారులతో, ప్రజా ప్రతినిధులుతో సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధి లో భాగస్వామ్య చేసుకొని గ్రామ అభివృద్ధి కి తోడ్పటు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ సర్పంచ్ పరిగి నవీన్,ఉప సర్పంచ్ బ్యాగరి రాజు 12 గ్రామ పంచాయతీల కార్యదర్శులు అధికారులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మన ఇసుక మన వాహనం బుకింగ్ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మార్వో గంగాధర్**



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి, పారదర్శకంగా ఇసుక సరఫరా చేయడానికి ప్రభుత్వం మన ఇసుక మన వాహనం డిజిటల్ బుకింగ్ యాప్ విధానాన్ని ఇసుక వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలనీ ఎమ్మార్వో గంగాధర్ పిలుపునిచ్చారు.శుక్రవారం నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామ కేంద్రంగా మన ఇసుక మన వాహనం యాప్ ద్వారా బుకింగ్ చేసుకొన్న వినియోగదారుకు ఇసుక సరఫరాను ఆయన అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. వినియోగదారులు యాప్ ద్వారా ఆన్లైన్లో ఇసుకను బుక్ చేసుకుంటే 24 గంటలలోపు నేరుగా వారి ఇంటికి ఇసుక సరఫరా అవుతుందన్నారు.ఇసుక వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ అమర్చడం వల్ల అక్రమ ఇసుక రవాణాను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు.స్మార్ట్ ఫోన్ లేని వారు గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారా ఇసుకను బుకింగ్ చేసుకోవచ్చని సామాన్యులకు తక్కువ ధరకే ఇసుకను చేరవేయడమే లక్ష్యంగా మన ఇసుక వాహనం అనే నూతన ఆన్‌లైన్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.ఇసుక లోడింగ్,విలేజ్ ఫండ్ కలుపుకొని ఒక డాక్టర్ ఇసుక లోడ్కి కేవలం రూ.612 మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని.అలాగే ప్రైవేట్ వ్యక్తులకు రూ.1173 ఆన్లైన్ పేమెంట్ చెల్లించాల్సి ఉంటుంది అని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరడీ ఉదయ భాస్కర్,ఉప సర్పంచ్ దుర్కి గోపాల్,గ్రామ కార్యదర్శి గంగారాం,గ్రామ పెద్దలు,ట్రాక్టర్ యజమానులు,ఇసుక వినియోగదారులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ త్రాగునీరు రాక తండావాసుల ఇబ్బందులు

- పట్టించుకోని అధికారులు
- జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలంటున్న తండావాసులు



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** అల్లాదుర్గం మండలంలోని ముప్పారం తండాకు గత వారం రోజుల నుండి మిషన్ భగీరథ త్రాగునీళ్లు అందడం లేదని తండావాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం రోజు రోజుకు మితిమీరి పోతుందని వారి పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం దీనికి ప్రధాన కారణమని వారు చెబుతున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ గిరిజన తండా పై ప్రత్యేక చొరవ చూపి ప్రతి రోజు ప్రజలకు త్రాగునీళ్లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని తండావాసులు కోరుతున్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టిన గ్రామ సర్పంచ్

- పెళ్లికి అండగా నిలిచిన సయ్యద్ అల్లిపూర్ సర్పంచ్ ఉద్దాల లలితా జైపాల్
- శంకర్గారి గోపాల్ రెడ్డి సముద్రమ్మ కుమారుని పెండ్లికి రూ.10,116 వేలు చెక్కు అందజేత
- ఎన్నికల హామీ అమలు గ్రామ ప్రజల ప్రశంసలు




**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లాలోని సయ్యద్ అలీపూర్ గ్రామంలో ప్రజా ప్రతినిధి అంటే మాట నిలబెట్టే నాయకుడనే నమ్మకాన్ని మరొక్కసారి సాక్షాత్కరించారు.గ్రామ సర్పంచ్ ఉద్దాల లలితాజైపాల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో భాగంగా గ్రామానికి చెందిన ఆర్థిక సహాయం అందించి ప్రజల మనసులు గెలుచుకున్నారు.గ్రామీణ కుటుంబాల్లో పెళ్లి ఒక పెద్ద బాధ్యతగా భావిస్తారు. అలాంటి సమయంలో సర్పంచ్ ఉద్దాలn లలితా జైపాల్,ముందుకు వచ్చి ఆర్థికంగా నిజ చేయూతనందించడం అభినందనీయం. ఎన్నికల హామీ కేవలం మాటల్లో కాకుండా చేతల్లోనూ ఉండాలనే తన నిబద్ధతను ఆయన ఈ చర్య ద్వారా స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. “ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నా తొలి బాధ్యత. గ్రామంలోని ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలి.ముఖ్యంగా ఆడబిడ్డల భవిష్యత్తు భద్రంగా ఉండేలా చేయడంనీ మనందరి కర్తవ్యం”అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు,మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్‌ను అభినందించారు. “మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకుడు మా గ్రామానికి దక్కడం మా అదృష్టం” అని గ్రామస్తులు పేర్కొన్నారు.సయ్యద్ అలీపూర్ గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమాంతరంగా సాగుతున్నాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు .ఈ సేవా కార్యక్రమం ఇతర ప్రజా ప్రతినిధులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ, నాయకత్వానికి కొత్త అర్థాన్ని అందించింది.గ్రామ సంక్షేమానికి అంకితభావంతో ముందుకు సాగుతున్న సర్పంచ్ ఉద్దాల లలితాజైపాల్ ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,మహిపాల్ రెడ్డి,నరసింహ రెడ్డి,మోహన్, గోపాల్,శ్రీనివాస్ రెడ్డి,ఆనంద్,చాకలి మదేల్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ ల మొదటి విడత శిక్షణ పూర్తి




**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలో మొదటి బ్యాచ్ పద్నాలుగు గ్రామ పంచాయితిలకు ఆల్లిపుర్ రైతూ వేదికలో గత ఐదు రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. ఇట్టి శిక్షణ శిబిరానికి అథితిగా వచ్చిన ఎపిఓ సుష్మా మాట్లాడుతూ.. శిక్షణలో నేర్చుకున్న విషయాలను వార్డు సభ్యులు తమ పరిధిలోని గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఇట్టి సందర్భంగా ట్రైనర్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ..గ్రామ పాలనలో వార్డు సభ్యులు అత్యంత కీలకమని,వారు తమ విధులు మరియు బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.గత ఐదు రోజులుగా వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ నిధుల వినియోగం, గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ ) తయారీ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పథకాలు,వార్డు సభల నిర్వహణ మరియు పారిశుద్ధ్యం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.వార్డు మెంబర్ అత్తినేనీ వనిత మాట్లాడుతూ గ్రామ సమస్యల పైన మాకున్న అనుభవానికి ఈ శిక్షణ తోడు కావడం వలన మా వార్డు సమస్యల పరిష్కారం చేసుకోగలం అనే నమ్మకం కలిగింది. అధికారులతో,ప్రజా ప్రతినిధులుతో సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్య చేసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పటు అందిస్తామని తెలిపారు .



## యాడీబాపుగడ్ పుణ్య క్షేత్రంగా ప్రసిద్ధి చెందుతుంది

- కందనెల్లి యాడీబాపుగడ్ లో ఘనంగా సేవాలాల్ 316వ అవతార మహోత్సవ వేడుకలు
- భారత్ బంజారా ధర్మ సందేశ్ సభ నిర్వహణ
- భోగ భండార్ పూజ కార్యక్రమం,తీర్థ ప్రసాదాల వితరణ
- ముఖ్యఅతిథిగా హాజరైన మహారాష్ట్ర పౌర దేవి పీఠాధిపతి శ్రీ బాబు సింగ్ మహారాజ్
- సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశంగా చేర్చాలి
- సేవాలాల్ పేరిట అరాచకం చేస్తే సహించేది లేదు
- జాగో బంజారా సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు రామావత్ సురేందర్ నాయక్




**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** యాడీబాపుగడ్ దేవస్థాన ఆధ్యాత్మిక కేంద్రం భవిష్యత్తులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చెందుతుందని మహారాష్ట్ర పౌరదేవి పీఠాధిపతి శ్రీ బాబు సింగ్ మహారాజ్ అన్నారు. మండల పరిధిలోని కందనెల్లి తండా యాడీబాపుగడ్ దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 316వ అవతార మహోత్సవ భోగ్ పూజ ఆధ్యాత్మిక సాంస్కృతిక వేడుకలను నిర్వాహకులు రామావత్ సురేందర్ నాయక్ మహారాజ్,రామావత్ శాంతాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారత్ బంజారా ధర్మ స్థాపన సందేశ్ సభలో పలువురు ప్రసంగించారు .ఈ సందర్భంగా శ్రీ బాబు సింగ్ మహారాజ్ మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో ధనం ఎక్కడ ఉందో జనాలు అక్కడ ఉంటారని భక్తి ఎక్కడ ఉందో అక్కడ జనాలు ఉండరని అన్నారు. రామావత్ సురేందర్ నాయక్ యాడీబాపుగడ్ లో గత 18 సంవత్సరాల నుండి బంజారా జాతి బిడ్డల కోసం స్వంత ఖర్చులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు.భవిష్యత్ లో యాడీబాపుగడ్ లో జగదాంబ,మేరామా, శివాలయం, ఎల్లమ్మ, సేవాలాల్ మహారాజ్ దేవాలయాలు నిర్మించబడతాయని, మందిరాల నిర్మాణం కోసం తాను కూడా కృషి చేస్తానని అన్నారు. బంజారా జాతి బిడ్డలు భక్తి భావంతో, సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడుస్తూ తమ జీవనాన్ని కొనసాగించాలని, అదేవిధంగా యాడీబాపుగడ్ లో నిర్మాణం చేపట్టే ఆలయాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జాగో బంజారా సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు రామావత్ సురేందర్ నాయక్ మాట్లాడుతూ..బంజారా జాతి బిడ్డల సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడేందుకు, సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణం కొరకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను మంజూరు చేయాలని కోరారు. పాఠ్యపుస్తకాలలో సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో సేవాలాల్ మహారాజ్ పేరుతో కొంతమంది నాయకులు పబ్బం గడుపుకుంటున్నారని,సేవాలాల్ పేరిట అరాచకం చేస్తే సహించేది లేదని, బంజారా జాతికి తప్పుడు సంకేతాలు ఎవరు కూడా ఇవ్వరాదని హెచ్చరించారు.యాడీబాపుగడ్ లో సుమారు 18 సంవత్సరాలనుండి సొంత ఖర్చులతో ఆధ్యాత్మిక సాంస్కృతిక వేడుకలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.జాతి ,నీతి, సమాజ్ శాస్త్రం,ఏది తెలియని కొంతమంది నాయకులు బంజారాల ఓట్ల కోసం, సేవాలాల్ పేరు చెప్పుకొని బంజారా జాతి బిడ్డల సంస్కృతి,సాంప్రదాయాలను పక్కన పెడుతూ బంజారా జాతిని మోసం చేస్తున్నారని అన్నారు.యాడీబాపుగడ్ లో భవిష్యత్తులో సేవాలాల్, మేరామా, జగదాంబ, శివాలయం, ఎల్లమ్మ తల్లి అలయాలను తప్పకుండా కట్టి తీరుతామని అన్నారు.అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాగో బంజారా సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు రామావత్ సురేందర్ నాయక్,రామావత్ శాంతా దేవి,మండల మాజీ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి,మాజీ సర్పంచ్ పాండు నాయక్,నారాయణ ఖేడ్ గౌడి మహరాజ్ , సుజీత్ నాయక్,సింధు నాయక్,పాండు నాయక్,బంజారా సోదరులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావేదికలో 19 గ్రామాల్లో రూ.2,50,852 రికవరీ

- 38 గ్రామాల్లో 17 గ్రామ పంచాయతీలకు రూ.18 వేల పెనాల్టీ
- 19 గ్రామ పంచాయతీలకు రూ.2 లక్షల 50 వేల 852 రూపాయల రికవరీ
- అత్యధికంగా కొండాపూర్ గ్రామంలో 55,322 రికవరీకి సిఫారసు
- 16వ సామాజిక తనిఖీ మండల ప్రజావేదికలో- డీఆర్డీఏ ఏపీడీ-సరళా దేవి




**పెద్దేముల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పెద్దేముల్ మండలంలో నిర్వహించిన వివిధ రకాల ఉపాధి హామీ పనులపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో 16వ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ప్రజావేదికకు ముఖ్య అతిథిగా డీఆర్డీఏ ఏపీడీ సరళా దేవి హాజరై మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో తేది: 01.04.2024 నుండి 31.03.2025 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై తేది: 12.02.2026 నుండి 20.02.2026 వరకు ఆయా గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ బృందం వారిచే జరిగిన తనిఖీ వివరాలను గ్రామాల వారీగా సమీక్షించి, ఆయా గ్రామాల ఈజీఎస్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులకి రికవరీలను, పెనాల్టీలను వేశారు.అదే విధంగా గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలో గ్రామాల వారీగా జరిగిన పనుల్లో బయటపడ్డ విషయాలను సామాజిక తనిఖీ బృందంవారు స్పష్టంగా గ్రామాలవారీగా డీఆర్డీఏ ఏపీడీ ముందు ప్రజావేదికలో చదివి వినిపించారు.అందులో భాగంగా మండల పరిధిలోని 38 గ్రామ పంచాయతీలలో భాగంగా అత్యధికంగా కొండాపూర్ గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులకుగాను రూ.55,822 రూపాయల రికవరీని, అత్యల్పంగా అడికిచెర్ల గ్రామానికి 403 రూపాయల రికవరీకి సిఫారసు చేశారు. అదే విధంగా మొత్తం 38 గ్రామ పంచాయతీలలో ఆత్కూర్, బండమీదిపల్లి,బుద్దారం, చైతన్యనగర్,దుగ్గాపూర్,గిర్మాపూర్, గోపాల్పూర్,గొట్లపల్లి, జనగాం, జైరాం తాండ, ఖానాపూర్, ఓమ్లానాయక్ తాండ, రుక్మాపూర్,సిద్దన్నమదుగు తాండ, తట్టేపల్లి,ఊరెంటి తాండ గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులకుగాను రూ.1000 వేయి రూపాయలను పెనాల్టీగా, అదే విధంగా ఎర్రగడ్డ తాండ గ్రామంలో జరిగిన పనులకు రూ.2 వేల రూపాయల పెనాల్టీని వేశారు.మొత్తం 38 గ్రామ పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులలో భాగంగా 17 గ్రామ పంచాయతీలకు రూ.18 వేల రూపాయల పెనాల్టీని, 19 గ్రామ పంచాయతీలకు రూ.2 లక్షల 50 వేల 852 రూపాయల రికవరీలకు సిఫారసు చేస్తూ డీఆర్డీఏ ఏపీడీ సరళా దేవి ఆదేశించారు.ఈ పెనాల్టీలు,రికవరీ డబ్బులను ఆయా గ్రామాల ఈజీఎస్ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు కలిసి సుమారు 5,6 నెలల్లో చెల్లించాల్సి ఉంటుంది.38 గ్రామ పంచాయతీలలో అత్యధికంగా కొండాపూర్ కు రూ.55,822 రూపాయలు, బుద్దారంకు రూ.87,178, ఆత్కూర్ కు రూ.84,264, జయరాం తాండ రూ.21,486, ఎర్రగడ్డ తాండకు రూ.17,689, చైతన్య నగర్ రూ.12,740 రూపాయలుగా రికవరీకి ఏపీడీ సిఫారసు చేశారు.ప్రజావేదికలో భాగంగా ఉపాధి హామీ పనులపై రూ.18 వేల పెనాల్టీలు,రూ.2 లక్షల 50 వేల 852 రూపాయల రికవరీలు ఆయా గ్రామాల ఈజీఎస్ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు పడడం విశేషం.ఈ కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ రాములు,ఉపాధి హామీ అసిస్టెంట్ విజిలెన్స్ అధికారులు భార్గవి, అమృత, ఎస్ఆర్పీ రాజు,ఎంపీడీఓ రతన్ సింగ్, ఏపీఓ నర్సింహులు,ఈసీ కృష్ణ,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు,ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం..
## అన్నదాన కార్యక్రమం




**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఆదివారం రోజు నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం, మహా అన్నదానం, రథోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో, గ్రామ ప్రజల సౌజన్యంతో ఏర్పాట్లు పూర్తి అయ్యాయని అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు.ఆదివారం రోజున జరిగే శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం, మహా అన్నదాన కార్యక్రమం,రథోత్సవ కార్యక్రమాలకి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకి పాత్రులు కాగలరని నిర్వాహకులు గ్రామ పంచాయతీ పాలకవర్గం వారు కోరారు.వీరు మాట్లాడుతూ.. యాచమనేని గంగారావు రాధమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన వితరణకి, బహ్మోత్సవాలు మొదలైన రోజు నుండి భక్తులకి యువ మిత్ర యూత్ వారు త్రాగు నీరు అందించారని తెలిపారు.వీరికి గ్రామ పాలక వర్గం తరుపున,గ్రామ ప్రజల తరుపున సర్పంచ్ గుర్రం మహేందర్ భావన,ఉప సర్పంచ్ మూగల సంజీవ చారి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఇబ్రహీంపట్నం గ్రామ నివాసి ఉరి పెట్టుకొని ఆత్మహత్య



**ఇబ్రహీంపట్నం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రనికి చెందిన లక్కం రాజశేఖర్ ,45 సం.లు, అనునతడు ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున జీవితంపై విరక్తి చెంది గత మూడు రోజుల క్రితం అతని భార్య తన తల్లి గారి ఇంటికి వెళ్లగా నిన్నటి రోజున రాత్రి ఇంట్లో పడుకున్న తర్వాత ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంట్లోని ఫ్యాన్ కి లుంగీ సహాయంతో ఊరుపెట్టుకొని మరణించినాడని రోజున ఉదయం ఎంతసేపైనా మృతుడు ఇంట్లో నుండి బయటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన మృతుడి అన్న ఆయన లక్కం శ్రీనివాస్ అనునతడు ఇంటికి వెళ్లి చూడగా మరణించి ఉన్నట్లుగా గమనించినానని అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్ ఐ నవీన్ కుమార్ తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మృతదేహానికి నివాళులు



**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,రైతు బంధు మండల మాజీ అధ్యక్షుడు మలుపతి గోపాల్ రెడ్డి శనివారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆయన మృత దేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు.గోపాల్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు.మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు,తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో హ్యాకథాన్ ఘనంగా ముగింపు





**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ ఇన్నోవేషన్ & ఇన్క్యూబేషన్ సెంటర్ (టిఐఐసి ) ప్రారంభం - హ్యాకథాన్ ఘన ముగింపు ఖమ్మం రూరల్ స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో యువ ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించే దిశగా తెలంగాణా ఇన్నోవేషన్ చైర్మన్ సందీప్ ముక్తాలా చేతుల మీదుగా తెలంగాణ ఇన్నోవేషన్ మరియు ఇన్క్యూబేషన్ సెంటర్ (టిఐఐసి) ను ప్రారంభించారు.రెండు రోజులపాటు జరరిగిన హ్యాకథాన్ ముగింపు సందర్భంగా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సందీప్ ముక్తాలా మాట్లాడుతూ..తెలంగాణలోని వివిధ విద్యాసంస్థలతో కలిసి స్టార్టప్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించేందుకు టిఐఐసి ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యువ సృజనాత్మక విద్యార్థులు మరియు యువతకు అవసరమైన మెంటరింగ్, ఫండింగ్, ఐడియేషన్ మరియు పూర్తి మద్దతు అందించే వేదికగా టీఐఐసి పనిచేస్తుందని చెప్పారు.ఈ క్రమంలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేయడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.రెండు రోజుల హ్యాకథాన్ ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ పనినైనా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా చేయవచ్చు. కానీ అది సమర్థవంతంగా పనిచేయాలంటే విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత, సమస్యల పరిష్కార దృక్పథం కీలకం.విద్యార్థులు తమ తమ సబ్జెక్టుల్లో నైపుణ్యం పెంపొందించుకుని,ఇలాంటి హ్యాకథాన్‌ల ద్వారా ఆలోచనలను ప్రాజెక్టులుగా మార్చినప్పుడే నిజమైన ఆవిష్కరణలు సాధ్యమవుతాయి”అని అన్నారు.హ్యాకథాన్‌లో ఎంపికైన ఉత్తమ ప్రాజెక్టులను కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ రావు తేజ మరియు ప్రిన్సిపాల్ జె.లక్ష్మి నారాయణ ప్రకటించి అభినందనలు తెలిపారు.వారు మాట్లాడుతూ..విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించే కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తామని తెలిపారు (టిఐఐసి)ద్వారా విద్యార్థుల ఆలోచనలకు పరిశ్రమలతో అనుసంధానం కల్పించి,భవిష్యత్తులో స్టార్టప్‌ల రూపంలో ఎదిగేలా చేయడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు,స్టార్టప్ ఆసక్తి కలిగిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల జరిగిన కార్యక్రమంలో డీన్ డాక్టర్ వి సుదర్శన్, టిపిఓ డాక్టర్ రాజేష్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్,డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు,సురేష్ పాల్గొన్నారు.

Printed, Published, Edited & Owned by **Rathod Vinod Kumar**, Printed At Falcon Printing Press, **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town,Sangareddy Dist: Pin :502220, State :Telangana, Published at SNEHITHA PUBLICATIONS #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad, 502220, Dist: Sangareddy, T.S., Editor: **Rathod Vinod kumar**, RNI. No. APTEL/2009/29308, Cell: 9550021491,8341021491Mail :expresstelugudaily@gmail.com